# సూర్య

www.suryatelugudaily.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, మహబూబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ

సోమవారం | 29 | జనవరి | 2024 | పేజీలు : 10




## ములుగు గట్టమ్మ తల్లిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

స్వాగతం పలికిన జిల్లా న్యాయమూర్తి, ఎస్పీ



6లో

### రోజురోజుకు మేడారానికి పెరుగుతున్న

# భక్తుల రద్దీ

భక్తులతో నిండిన అమ్మవారి గద్దెలు

వాహనాల ట్రాఫిక్ జామ్



తాడ్వాయి జనవరి 29మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మను దర్శించుకునేందుకు ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు. అమ్మవార్లకు పసుపు కుంకుమ సీరె,సారె,పూలు పండ్లు సమర్పించి

మిగతా 2లో..



## కొప్పూర్ పంచముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న బండి సంజయ్



భీమదేవరపల్లి జనవరి 28 (సూర్య మేజర్ న్యూస్ ): మండలంలోని కొప్పూరు గ్రామం లో పంచముఖ ఆంజనేయ స్వామి చైర్మన్ కాసం రమేష్ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి నరేంద్ర మోడీ వల్లనే జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం స్కాములు చేయడం వలన సర్పంచులకు ఇబ్బంది జరిగిందన్నారు . కొత్త ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి మీద శ్వేత పత్రం విడుదల చేయాలి, గ్రామ పంచాయతీల సర్పంచులు అప్పులు చేసి మరి అభివృద్ధి చేస్తే నయా పైస ఇవ్వని ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం వారిని వెంటనే

మిగతా 2లో..

# దేశానికి గ్రామాలే పట్టు కొమ్మలు

### పంచాయతి రాజ్ ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క

### గ్రామాల అభివృద్ధి కి కృషి చేస్తా

ములుగు, సూర్యప్రతినిధి జనవరి 28 (మేజర్ న్యూస్ సూర్య): గుర్తూరు తండా, కాసిందేవిపేట నూతన గ్రామ పంచాయితీ కార్యాలయాలను మంత్రి సీతక్క, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.శ్రీజతో కలిసి ప్రారంభించారు. ఆదివారం 20 లక్షల రూపాయలతో నిర్మించిన గుర్తూరు తండాగ్రామ పంచాయితీ నూతన భవన్ ను ప్రారంభించిన పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ తో కలిసి ప్రారంభించారు

మిగతా 2లో..



# ఈ ఓటమి ఒక స్పీడ్ బ్రేకర్ మాత్రమే..!



- భవిష్యత్‌లో వచ్చే ఎన్నికల్లో గెలిచేది బిఆర్ఎస్ పార్టే
- పాలకుర్తిలో వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తా..!
- ఖచ్చితంగా గెలిచి తీరుతా..! ● ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా...!!
- ప్రజాసేవకే నా జీవితం అంకితం
- పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు మనదే..!: మాజీ మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి, జనవరి 28(మేజర్ న్యూస్ సూర్య ): జనగామ జిల్లా, పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ రాపోలు అనంద భాస్కర్, మాజీ ఎమ్మెల్యే ఎన్. సుధాకర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిసెంబర్ 9వ తేదీన రైతుబంధు రైతుల అకౌంట్ లో వేస్తామని

మిగతా 8లో..

# రోజురోజుకు మేడారానికి పెరుగుతున్న భక్తుల రద్దీ

మొదటి పేజీ తరువాయి..

మొక్కలు చెల్లించారు. ముందుగా జంపన్న వాగు దగ్గర పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పించి అనంతరం గద్దెలకు చేరుకోవడంతో అమ్మవారి గద్దెలు భక్తులతో కిటకిటలాడాయి.మేడారం పూర్తిగా జన సముద్రంగా మారింది.జంపన్న వాగులో పూర్తిస్థాయిలో భక్తులకు బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ ఏర్పాటు చేశారు.బట్టలు మార్చుకునేందుకు గదులు పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఇబ్బందిలకు గురయ్యారు. త్రాగునీరు,మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని భక్తులుకోరుతున్నారు. ప్రైవేటు వాహనాలలో భక్తులు రాకతో చింతల్ క్రాస్,కొత్తూరు, ఊరటం,చిలకలగుట్ట ఆర్టీసీ బస్టాండ్, పార్కింగ్ స్థలాలు వాహనాలతో నిండిపోయాయి. ఆడ్వాయి నుండి మేడారం నార్లాపూర్ నుంచి మేడారం రోడ్లపై వాహనాల వాహనాలు ట్రాఫిక్ జాం ఏర్పడింది.





ట్రాఫిక్ జామ్ కాకుండా వెంటనే పసర సీఐ శంకర్,ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా కంట్రోల్ చేశారు.

## కొప్పూర్ పంచముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న బండి సంజయ్



మొదటి పేజీ తరువాయి..

కొత్త ప్రభుత్వం కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. కొత్త గ్రామపంచాయతీలను సెక్యులర్ ను విడుదల చేసిందన్నారు. దాన్ని వెంటనే ఉపసంహరించుకోవా లని అన్నారు . వారి బాధ్యతలను ఎవరు కాలరాయొద్దు, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో సుమారుగా తెలంగాణ రాష్ట్రంలో 10 పార్లమెంట్ స్థానాల కంటే ఎక్కువ గెలుస్తాయి అని బండి సంజయ్ తెలిపారు. రాబోయే రోజులలో కొప్పూర్ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానానికి రూ .20 లక్షలు కేంద్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి చేస్తామని . ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, హుస్నాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బొమ్మ శ్రీరాం చక్రవర్తి, హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు పైడిపల్లి పృధ్వీరాజ్ గౌడ్, ఎలుకదుర్తి మండల పార్టీ అధ్యక్షుడు కుడుతాడి చిరంజీవి, దొంగల కొమురయ్య, గుండెల్లి సదానందం, శ్రీరాముజు శ్రీనివాస్, అంబిర్ కవిత, అయిత సాయి, మాడుగుల దయాకర్. బైరి సదానందం. గద్ద రాజేందర్, కాలేర్ వికాస్, జ్ఞానేశ్వర్, చంద్రయ్య , మాధం సంపత్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి గ్రామాలే పట్టు కొమ్మలు




మొదటి పేజీ తరువాయి..

అనంతరం ములుగు మండలంలో 16.83 లక్షల రూపాయలతో నిర్మించిన కాసిందేవిపేట నూతన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ, రాష్ట్ర అభివృద్ధిలో గ్రామాలే పట్టు కొమ్మలని మారుమూల గ్రామాల అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందినట్టు అని అన్నారు. ఇప్పటివరకు మారుమూల గ్రామాలు అభివృద్ధికి నోచుకోని గ్రామాలకు అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని గ్రామ ప్రజలు, నా దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలు, భూములకు పట్టాలు పంటలకు సాగునీరు అదే విధంగా గ్రామాల్లో సీసీ రోడ్లు సమస్యలకు త్వరలో పరిష్కరిస్తానని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటిలను పక్క అమలు చేస్తాం, నిరుపేదలను గుర్తించి ఇల్లు 5 లక్షలతో కట్టిస్తామని, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం 10 లక్షల ఆరోగ్య శ్రీ పథకం అమలు చేశామని ఇంకా 4 గ్యారంటిలు త్వరలోనే అమలు చేయబోతున్నామని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) శ్రీజ, సీఈఓ ప్రసూన రాణీ, డీపీఓ వెంకయ్య, ఐటిడిఏ ఈఈ హేమలత గ్రామల సర్పంచ్ ఉప సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు



# పెసా కో-ఆర్డినేటర్స్, మొబిలైజర్లకు రెండు కోట్ల గౌరవవేతనాన్ని అందించిన మంత్రి సీతక్క




ములుగు, సూర్యప్రతినిధి జనవరి 28 (మేజర్ న్యూస్) : తెలంగాణ రాష్ట్రం 5వ షెడ్యూల్ ప్రాంతంలో పెసా చట్టం పరిధిలో ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి కొరకు పనిచేస్తున్న మొబిలైజర్లు 1278 మంది, 9 ఏజెన్సీ జిల్లాల పరిధిలో పనిచేస్తున్న పెసా కో-ఆర్డినేటర్లకు మంత్రి పంచాయతీ రాజ్ స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ సీతక్క 2,29,76000 రూపాయల జంబో చెక్కును అందజేశారు. పెస కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఏజెన్సీ ఆదివాసీ గిరిజనుల గ్రామాల అభివృద్ధి కొరకు తమవంతు కృషి చేయాలని పెసా కమిటీలకు సూచించారు. భవిష్యత్తులో పెసా కమిటీల ఉద్యోగ భద్రత, చట్టం బలోపేతం కొరకు కృషి చేస్తానని అన్నారు. గతంలో 2019 సంవత్సరం నుంచి 2023 మార్చి వరకు రావాల్సిన కొంత పెండింగ్ వేతనాలను ఇప్పించాలని కోరగా సంబంధిత కమిషనర్ తో మాట్లాడి పెండింగులో వున్న గౌరవ వేతనాన్ని ఇప్పించే విధంగా కృషి చేస్తానని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా పెసా కో-ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, పెసా కమిటీ జిల్లా అధ్యక్షులు డబ్బుల ముత్యాలరావు, మహబూబబాద్ జిల్లా అధ్యక్షులు అగబోయిన రవి, మంగపేట మండల అధ్యక్షుడు కార్తిక్, ఏటూరు నాగారం మండల అధ్యక్షుడు ఇర్ప వెంకట్, తాడ్వాయి మండల అధ్యక్షుడు కొమురం చంద్రయ్య, వాజెడ్ మండల అధ్యక్షుడు ఇండ్ల సమ్మయ్య, ములుగు



మండల అధ్యక్షుడు వజ్జ రాజు, ములుగు వెంకటాపూర్ మండల అధ్యక్షుడు కోట మల్లేష్, నూగూర్ వెంకటాపురం మండల అధ్యక్షుడు ఇర్ప రాజు, 112 గ్రామపంచాయతీల పెసా మొబిలైజర్లు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సూర్య క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ



భూపాలపల్లి రూరల్ జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం 2024 సూర్య క్యాలెండర్ తో పాటు డైరీలను ఉమ్మడి జిల్లా బ్రాంచ్ మేనేజర్ భూపాలపల్లి జిల్లా స్టాపర్ నాగపురి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సూర్య జిల్లా కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి ఆర్సీ ఇంచార్జ్ పంతకాని సూర్యనారా యణ మహదేవపూర్ పరమ రాజుల శివకుమార్ మొగుళ్లపల్లి వేముల మహేందర్ గౌడ్ చిట్యాల కోడెల సదానందం టేకుమట్ల మాడపల్లి రాజ కొమరయ్య పలిమెల కొక్కు లక్ష్మీనారాయణ కాళేశ్వరంనీలం శ్రీకాంత్ మలహర్ బూడిద సాగర్ కాటారం గోనె సుధాకర్ రెడ్డి రిపోర్టర్లు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 6వ తేది లోపు నమోదు చేసుకోవాలి

**8341101189 నెంబర్‌కు వివరాలు పంపితే**

**నమోదు చేసి అప్లికేషన్ నంబర్ పంపుతాం**

**పరకాల మున్సిపల్ 21వ వార్డు కౌన్సిలర్ ఆర్పి జయంత్ లాల్**



పరకాల, జనవరి 28, మేజర్ న్యూస్: నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఎన్రోల్మెంట్ గడువు ఫిబ్రవరి 6న ముగియనున్నదని పరకాల మున్సిపల్ 21వ వార్డు కౌన్సలర్ ఆర్పి జయంత్ లాల్ తెలిపారు. 2021 జనవరి లోపు పట్టభద్రులైన వారు సంబంధిత వివరాలు 8341101189 నెంబర్ కు వాట్సప్ ద్వారా పంపినట్లు అయితే వారి వివరాలు నమోదు చేసి అనంతరం పొందే అప్లికేషన్ నంబర్ వారికి తిరిగి పంపుతామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నమోదు కొరకు ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు , పాస్ ఫోటో , డిగ్రి సర్టిఫికేట్ (పొవిజనల్ ) జత చేసి మేము చెప్పిన వాట్సాప్ నంబర్‌కు పంపించాలన్నారు. గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న వారు కూడా మళ్లీ కొత్తగా నమోదు చేసుకోవాలని పరకాల మున్సిపల్ 21వ వార్డు కౌన్సిలర్, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్లాల్ తెలిపారు.

# పరకాల నియోజకవర్గ ప్రజల కృషి

**అమ్మ వార్ల కటాక్షం వల్ల ఎమ్మెల్యేగా కొనసాగుతున్నా**

**సమ్మక్క సారలమ్మ అశీస్సుల వల్లే తెలంగాణలో**

**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడింది**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**





పరకాల, జనవరి 28, సూర్య న్యూస్ : సమ్మక్క సారలమ్మ అశీస్సుల వల్లే తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి అన్నారు. ఆదివారం మేడారంలోని సమ్మక్క సారలమ్మ వన దేవతలను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన ఆరాధ్య దేవతలు సమ్మక్క సారలమ్మ అశీస్సులు తెలంగాణ ప్రజలకు ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. పరకాల ని



యోజకవర్గ ప్రజల కృషి అమ్మ వార్ల కటాక్షం వల్ల తాను ఎమ్మెల్యేగా కొనసాగుతున్నానని చెప్పారు. పరకాల నియోజకవర్గ ప్రజలు పాడి పంటలతో సుఖ సంతోషాలతో అనందంగా జీవించేలా దీవెనలు ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే రేవూరి పేర్కొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# భాదిత కుటుంబానికి బియ్యం పంపిణీ



పరకాల ,జనవరి 28, పరకాల: మున్సిపల్ పరిధిలోని మాదారం కాలనికి చెందిన బొట్ల శ్రీలేఖ ఇటీవల అకాల మరణం చెందగా ఆదివారం మాదారం అభివృద్ధి కమిటీ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గౌరవ సలహాదారులు మృతురాలి కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. సిపిఐ నాయ కులు దుప్పటి సాంబయ్య అనారోగ్యానికి గురి కావడంతో సాంబయ్య ను పరామర్శించి వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాదారం అభివృద్ధి కమిటీ చైర్మన్ పసుల నాగరాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నాగెల్లి సంతోష్, గౌరవ సలహా దారులు దుప్పటి సదయ్య, గూడెల్లి సదన్ కుమార్, మంద నాగరాజు, సహాయ కార్యదర్శి గూడెల్లి నాగేంద్ర,అభివృద్ధి కమిటీ మరియు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, దోర్నాల కుమార్, బుస్స భద్రయ్య,కోయిల రవి (డబ్బల్ ),జిల్లెల్ల రజినీకాంత్, జిల్లెల్ల కవిరాజు, సావటి రాజేష్,బుస శివశంకర్, ఎడ్ల అరవింద్, కేతపాక చంటి, పెండిల ప్రతాప్, మారపల్లి రవి, పసుల నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు



గణపురం జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రానికి చెందిన కొండపాక చంద్రమౌళి తాటిచెట్టు పైనుండి ఆదివారం తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. చంద్రమౌళి గీత కార్మిక వృత్తిలో భాగంగా ఉదయం తాటి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో ఒక్కసారిగా కాలుజారడంతో తాడిచెట్టు పైనుండి పడి కింద పడిపోవడంతో ఎడమ కాలుకు , నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న తోటి గీత కార్మికులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాలైన చంద్ర మౌళి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మికులు విజ్ఞప్తి చేశారు.

## 'వేం'ను కలిసిన కాంగ్రెస్ మండల నాయకులు



ఇనుగుర్తి జనవరి 28 మేజర్ న్యూస్ ( సూర్య): కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి మండల నాయకులు దాసరి ప్రకాష్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు మాజీ ఎమ్మెల్యే వేంనరేందర్ రెడ్డిని ఆదివారం కలిశారు. హైదరాబాదులోని నరేందర్ రెడ్డి స్వగృహానికి వెళ్లి వేం కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వ సలహాదారుగా నరేందర్ రెడ్డి ఎంపిక కావడంతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతు, సందీప్, పాల్గొన్నారు.

# వీరన్న సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి

భీమదేవరపల్లి జనవరి 28 ( సూర్య మేజర్ న్యూస్ ): తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు, ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంక్ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామిని దర్శించుకున్న హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కి దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామికి



కోడెను కట్టి ,గుమ్మడికాయ సమర్పణ ,వీరభద్ర స్వామికి కోరమీసము , అభిషేకము అమ్మవారికి కుంకుమార్చన చేసి మొక్కులు సమర్పించారు. దేవ స్థానం తరపున కార్యనిర్వాణాధికారి కిషన్ రావు ఆదేశంతో శేష వస్త్రము ,చిత్రపటం ,ప్రసాద వితరణ ,అర్చకులు ఘనంగా వేదమంత్రాలతో ఆశీర్వచనం చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య ,ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, అర్చకులు తాటికొండ వీరభద్రయ్య , శ్రీకాంత్, శరత్ చంద్ర, రవి శర్మ, శివకుమార్ శర్మ, శశాంక్ శర్మ,, గురు ప్రసాద్, తదితరులతో పాటు సిబ్బంది సంజీవరావు,కొండూరు రవీందర్, రామకృష్ణారావు శ్రీధర్, రాజేందర్ తదితరులతోపాటు సిబ్బంది కాంగ్రెస్ నాయకులు గుర్రాల భాస్కర్ రెడ్డి ,జోడు ముంతల వెంకటస్వామి, సదానందం ,రమేష్, వణేష్ , సిద్ధమల్ల రాజమౌళిపాల్గొన్నారు.

## నేడు మేడారంలో ఆదివాసి సంఘాల సమన్వయ సమావేశం

### పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు



తాడ్వాయి జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య: నేడు మేడారంలోని దేవాదాయ శాఖ కార్యాలయంలో ఆదివాసి సంఘాల సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్లు పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు ఒక్క ప్రకటనలో ఆదివారం తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ కొరకు ఆరుగురు సభ్యుల గల కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీ సంఘాల ప్రతినిధులతో సమావేశము నిర్వహించి జాతర నిర్వహణ విధివిధానాలపై చర్చించడం,జాతర విజయవంతం చేయటానికి సూచనలు సలహాలు చేసి,ఆరుగురు గల కమిటీ సభ్యులతో తీర్మానాలు చేయుటకు ఆదివాసి సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# గుడిసెవాసులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

కురవి జనవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న పేదలకు స్థలాలను క్రమబద్ధీకరించి ,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కురవి శివారులో గుడిసె వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తమ పాలనలో పేదలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరి చేయకపోవడం, విలువైన ప్రభుత్వ భూములను కొందరు నాటి అధికార పార్టీ నాయకుల అండదండలతో కాజేయడంతో వారి ఆగడాలను అరికట్టేందుకు పోరాటాలు నిర్వహిస్తూ , కమ్యూనిస్టు పార్టీలే ప్రభుత్వ స్థలాలను గుర్తించి అట్టి స్థలాలలో అర్హులైన పేదలతో గుడిసెలు వేయించడం జరిగిందని వాటిని నూతన ప్రజా ప్రభుత్వం గుర్తించి అర్హులైన పేదలకు స్థలాలను క్రమబద్ధీకరించి ఇందిర ఇండ్లు మంజూరి చేయించాలని అన్నారు. అర్హులైన పేదలందరికీ కాంగ్రెస్



ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల సంక్షేమ పథకాల హామీలను అమలు చేసి పేదల ప్రజా ప్రభుత్వంగా ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న కన్నె వెంకన్న బుర్ర సమ్మయ్య తురక రమేష్ బూర్గుల కృష్ణ కొరియాల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# జోడెద్దుల బండిలో ప్రజల ఊరేగింపుగా ప్రభుత్వ పాలన



## రెండు పంటలకు సాగునీరు అందించే విధంగా కృషి చేస్తా

## పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి జనవరి 28 (మేజర్ న్యూస్): ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో జోడెద్దుల బండి వలె పని చేస్తామని ప్రజలను బండిలో ఊరేగించేలా కాంగ్రెస్ పాలన ఉంటుందని పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ములుగు మండలం రాయిని గూడెం గ్రామంలో ఆదివారం లోతట్టు గ్రామాల సన్మాన కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ అన్ని గ్రామాల కలయికనే రాయినిగూడెం అని రెండు పంటలకు సాగునీరు అందించే విధంగా కృషి చేస్తానని నా దృష్టికి తీసుకువచ్చిన గ్రామ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు జోడే ఎద్దుల వలె పనిచేస్తూ ప్రజలను బండిలో కూర్చోబెట్టి ప్రజలను అభివృద్ధి వైపు తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా



అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ, సీఈఓ ప్రసూన రాణి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి లోతట్టు గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం



వేలేరు జనవరి 28 సూర్య న్యూస్: 1988-89 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం వేలే రు మండలకేంద్రంలో ని జెడ్పిఎస్ఎస్ పాఠశాల లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గౌరీ శెట్టి రాజన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థుల కమిటీ ఎం డి షమిం సంజారి ,సి హెచ్ సి ద్దేశ్వర కళ్యాణ్ , జిలెళ్ళ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా సరస్వతీ దేవి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం పరిచయ కార్యక్రమం నిర్వహణ గురువులకు సన్మానం నిర్వహించి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ జ్ఞాపకాలను అందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గౌరీ శెట్టి రాజన్న ,గురువులు గౌరీశెట్టి ఈశ్వరయ్య, సి.శాంతయ్య, వి.మల్లయ్య,ఎం ఆగయ్య,వి.వెంకటరెడ్డి. పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# విశ్వహిందూ పరిషత్ మండల కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా బాణాల నాగరాజు

## ప్రధాన కార్యదర్శిగా తాడూరి ఉమేష్



కేసముద్రం జనవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ లోని శ్రీ సీతారామ స్వామి మందిరంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్వహిందూ పరిషత్ కేసముద్రం మండల కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులు గా బాణాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి గా తాడూరి ఉమేశ్, కోశాధికారిగా అల్లం నిరంజన్, సహాయ కార్యదర్శి శ్రీరామ్ సంతోష్, బానోత్ మోహన్,ముక్క సందీప్, గుగులోతు వీరన్న, బాల్ మోహన్ , గాదెశ్రీనివాస్, దొమ్మటి దేవేందర్ ,కొనకటి మహేందర్,పరకాల కుమార్,మహేశ్వరం వేణు మాధవ్ ,కోయగురి జనార్ధన్ రెడ్డి, హరిదాస్ వేణు, గుగులోత్ రాము, అంబాల భాస్కర్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు జెడ్పీటీసీ పరామర్శ



చిట్యాల, చిట్యాల జనవరి 28 మేజర్ న్యూస్: మండలంలోని చల్లగరిగ, మండల కేంద్రంలో మృతుల కుటుంబ సభ్యులను ఆదివారం జెడ్పిటిసి గొర్రె సాగర్ పరామర్శించారు. చల్లగరిగ గ్రామానికి చెందిన పోశాల ఓదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అయన కుటుంబాన్ని, మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీ కి చెందిన సరిగొమ్ముల సమ్మక్క అనారోగ్యం తో మృతి చెందగా దశదిన కర్మలో పాల్గొని ఆమే చిత్ర పటానికి నివాళి అర్పించారు. జడ్పిటిసి వెంట చల్లగరిగ గ్రామ సర్పంచ్ కర్రె మంజుల అశోక్ రెడ్డి, ఇంచర్ల తిరుపతి, కన్నవెన అశోక్, స్థానిక ఇన్ చార్జి సర్పంచ్ పూర్ణ చందర్ రావు, నాయకులు గుర్రం తిరుపతి, మర్రి నరేష్, కట్కూరి రాజేందర్, ధాసారపు సృజన్, సరిగొమ్ముల లక్ష్మి,, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నూతన కమిటీ ఎన్నిక



గోవిందరావుపేట, జనవరి 28 (మేజర్ న్యూస్ సూర్య) : తెలంగాణ ఉద్యమకారుల నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కేంద్రం లో ఆదివారం ఉద్యమకారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు నరహరి బిక్షపతి, జిల్లా కన్వీనర్ లకవత్ చందులాల్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎంపిక చేశారు. గౌరవ



అధ్యక్షులుగా సూరినేని శ్రీనివాసరావు, అధ్యక్షులుగా మేడుదుల వెంకన్న, ఉపాధ్యక్షులుగా దర్శనాల సంజీవ, నామాల మురళి, ప్రధాన కార్యదర్శిగా కడారి తిరుపతి, కార్యదర్శులుగా రేండ్ల శ్రీనివాస్, కొండి రాకేష్, కోశాధికారిగా కొండ రమేష్ లతోపాటు పలువురు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

## గౌడ్ అన్నకు అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్



మహాదేవపూర్, జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నైన్ పాక గ్రామానికి చెందిన మాచర్ల తిరుపతి గౌడ్ గత 10 రోజుల క్రితం వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాద శాత్తు మోకు జారి కిందపడి నడుము పక్కటెముకలు విరిగి కాళ్లు చేతులకు తీవ్ర గాయాల పాలు అయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి ఆ గీతా కార్మికుడిని పరామర్శించి 2000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించాడు.ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబారాతి పోషన్న జాయింట్ సెక్రెటరీ కొత్తపెల్లి రాజు, యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, వర్షిత్ తదితర సభ్యులు పాల్గొన్నారు,2

## మహాదేవపూర్ సిఐ కిరణ్ బదిలీ



మహాదేవపూర్, జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ సీఐ టి. కిరణ్ బదిలీపై వెళ్లారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సీఐ టి. కిరణ్ ఆదివారం నాడు బదిలీపై వెళ్లారు సుదీర్ఘకాలంగా మహాదేవపూర్ సిఐగా పనిచేసిన ఆయన ఖమ్మం జిల్లా సత్తుపల్లి కి బదిలీ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు వెలుబడ్డాయి. ఆదివారం బదిలీపై వెళుతున్న సీఐ టి.కిరణ్ మాట్లాడుతూ మహాదేవపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సుమారు మూడు సంవ్సరాల పాటు సమర్థవతంగా విధులు నిర్వర్తించినానని.ఈ ప్రాంతం నాకు అన్ని రకాల స్మృతులను అనుభవాన్ని,అనుబంధాన్ని ఆదరించినందుకు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు,నా విధి నిర్వహణలో నాకు సహకరించిన మహాదేవ్ పూర్ సర్కిల్ పరిధిలోని ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, రెవెన్యూ, ఇరిగేషన్, మెడికల్ ,హెల్త్, కాళేశ్వర దేవస్థాన అధికారులు, పురోహితులకు, సరస్వతి బ్యారేజి, లక్ష్మి బ్యారేజి, లక్ష్మి పంప్ హౌస్ ఇరిగేషన్ అధికారులకు, సిబ్బందికి అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర శాఖల అధికారులకు, సిబ్బందికి, ముఖ్యంగా నా పర్యవేక్షణలో మహాదేవపూర్ సర్కిలలో పనిచేసిన ఎస్సై, ఏఎస్ఐ, సిబ్బంది అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నెల్లికుదురునవంబర్ 28 మేజర్ న్యూస్(సూర్య): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప సర్పంచ్ జిల్లా నాయకులుకాసం లక్ష్మారెడ్డి ఆదివారం మండలంలో నిరామన్నగూడెం గ్రామంలో వీరపురం నరసమ్మ కుమారుడుయాకయ్య గురువారం మృతిచెందిన విషయం తెలుసుకొని పరామర్శించారు.బాధత కుటుంబాన్ని ఓదార్చి,ఆర్థిక సహాయం అందజేశారు.ఉప సర్పంచ్, లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఎంపిటిసిపెరుమాండ్ల సుమలతమురళి కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి శ్రీనివాస్ నరసమ్మ కుటుంబానికి50 కేజీల బియ్యం,ఖర్చులకునగదుని అందజేశారు.ఈ కార్యక్రమంలోవడ్డే బోయిన బాబురావు,రాగయ్య,చీకటి జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చేతన ఫౌండేషన్ సేవలు వెలకట్టలేనివి




### పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి జనవరి 28 (మేజర్ న్యూస్): చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృత్రిమ పాదాలకు కొలతల శిబిరాన్ని ఆదివారం ములుగు డీఆర్ ఎల్ ఫంక్షనల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ మంత్రి ధనసరి సీతక్క హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో తమ నియోజకవర్గం లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. గతంలో కరోనా సమయం లో నిత్యావసర వస్తువులు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సుమారు 15వేల నోటు పుస్తకాలు, గోదావరి నదికి వరదలు సమయంలో దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారని తెలిపారు. ఈ శిబిరం కు వరంగల్ మహబూబ్ నగర్, జగిత్యాల, కరీంనగర్, సిద్ధిపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించిన వారు కృతిమ పాదాల కోసం వచ్చారు. ఈ కృత్రిమ పాదాలకు మార్చి 17 తేదీన పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ డాక్టర్. శ్రీజ, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రేమలత, చేతన ఫౌండేషన్ సభ్యులు దొడ్డా సీతారామయ్య, ముత్తినేని సురేష్, భూక్యా సత్తులాల్, చంద్రకాని నవీన్, షేక్.రషీద్, దొడ్డపనేని. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాములోరికి సేవ చేసే భాగ్యం కలగడం అదృష్టం



కేసముద్రం,జనవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ లోని శ్రీ సీతారామ మందిరం లో ఆదివారం రామజన్మ భూమి తీర్థ క్షేత్ర ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో జనవరి 22న,అయోధ్య రామోత్సవ కార్యక్రమాల నిర్వహణ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా విశ్వహిందూ పరిషత్ మానుకోట జిల్లా ప్రధానకార్యదర్శి కృష్ణమోహన్,రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మానుకోట జిల్లా కార్యవాహ పింగళి శ్రీనివాస్ పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి అయోధ్య నిధి సేకరణ నుండి అక్షతల వితరణ వరకు సేవలందించిన వారు గ్రామానికి 10 మంది చొప్పున సుమారు 150 మంది హాజరైన ఈ సమావేశంలో ఆయా గ్రామాల్లో వారికి కలిగిన అనుభవాలు పంచుకోవడం జరిగింది. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి ముందు అక్షతలు తీసుకొని వెళ్లిన వారికి హారతులతో,పాదాభిషేకా లతో ఘనంగా స్వాగతం పలికారని, రాములోరి సేవ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న పింగిళి శ్రీనివాస్ మాట్లాడుతూ రాములవారి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడంలో ముందున్న మనం ‘ రామభక్తి నుండి దేశభక్తి ‘ గా మార్చుకొని హిందువుల ఐక్యత కై పాటుపడాలని సూచించారు .



## ములుగు గట్టమ్మ తల్లిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

### స్వాగతం పలికిన జిల్లా న్యాయమూర్తి, ఎస్పీ

ములుగు, సూర్యప్రతినిధి జనవరి 28 (మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర హై కోర్ట్ న్యాయమూర్తి నామవరపు రాజేశ్వర్ రావు ములుగు పర్యటనలో భాగంగా గట్టమ్మ తల్లి దేవాలయాన్ని సందర్శించగా జిల్లా ఎస్పి స్వయంగా భద్రత కల్పించగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పి డా. శబరిష్ మొక్కను అందచేసి స్వాగతం పలికారు. అనంతరం హై కోర్ట్ న్యాయమూర్తి గట్టమ్మ తల్లికి పూజలు సమర్పించారు. న్యాయమూర్తి పర్యటన జిల్లా న్యాయమూర్తి పివిపి శివ జ్యోతి పాల్గొన్నారు



# తునికాకు టెండర్లను వెంటనే పూర్తి చేయాలి

### 50 ఆకుల కట్టకు 4 రూపాయలు చెల్లించాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారి రవికుమార్ డిమాండ్

గోవిందరావుపేట, జనవరి 28 (మేజర్ న్యూస్ సూర్య): గోవిందరావుపేట మండలం పసరలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశం రత్నం రాజేందర్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో వేసవిలో తునికాకు సేకరణ గిరిజనులకు రెండవ పంటగా ఉన్నదని, ఈ సంవత్సరము జిల్లాలో తునికాకు టెండర్లు ప్రక్రియ రాష్ట్ర అటవీశాఖ ప్రభుత్వము ఇంతవరకు పూర్తి చేయలేదని అన్నారు. వెంటనే తునికాకు టెండర్లను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా 2016 నుండి 2021 వరకు తునికాకు బోనస్ 200 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం గతంలో విడుదల చేసింది . అయినా ఇంతవరకు బోనసు తునికాకు కూలీలకు అందలేదని, కొందరికి రెండు సంవత్సరాలు బోనస్ మాత్రమే బ్యాంకులో జమయింది వివరించారు. ఒక్కొక్కట్టకు మూడు రూపాయలు లెక్క బోనస్ వస్తే ఒక్కొక్క కుటుంబానికి 50,000 నుండి లక్ష రూపాయలు వచ్చే అవకాశం ఉంది అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఈ బోనస్ కూలీలకు అందలేదు, వెంటనే సమ్మక్క సారక్క మేడారం జాతరలోపు తునికాకు బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం తునికాకు ప్రక్రియ చేపట్టాలని, బోనస్ మంజూరు చేయాలని లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన



కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బిరెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, ఎండి అంజాద్ భాష, జిల్లా కమిటీ సభ్యులు వంక రాములు, గొంది రాజేష్, పొదిల్ల చిట్టిబాబు, పేదం రమాదేవి, ఎండిగపూర్ పాషా, దుగ్గి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మున్నూరు కాపుల సర్వసభ్య సమావేశం

కేసముద్రం, జనవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): మున్నూరు కాపులంతా కలిసికట్టుగా ఉండి సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ ఆర్థిక పరిపుష్టి సాధించాలని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శి, మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు చందా గోపి అన్నారు. ఆదివారం అమీనాపురం గ్రామంలోని ఎంకే కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో సంఘం 21వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా సంఘం అధ్యక్షులు నీలం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా ఆయనతో కలిసి గోపి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో సంఘ సభ్యుల ఆర్థిక తోడ్పాటుతో ఇంత పెద్ద ఫంక్షన్ హాల్ నిర్మాణం చేసుకోవడం అభినందనీయమన్నారు. మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ఆయన సంఘ సభ్యులకు సూచించారు. వచ్చే రెండు మూడు నెలల్లో ఫంక్షన్ హాల్ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవం చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ మేరకు ఫంక్షన్ హాల్, సంఘానికి సంబంధించి కొన్ని కీలక తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదింపజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు వద్దిరాజు దేవేందర్, ప్రధాన కార్యదర్శి కమటం స్వామి, కోశాధికారి సింగంశెట్టి ఏకాంతం, గౌరవ సలహాదారులు రావుల మురళి,దామర కొండ ప్రవీణ్ కుమార్,గనే యాదగిరి,జిల్లా యువజన అధ్యక్షులు పిట్టల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు సుందర్ వెంకన్న ,నూకల వెంకటే శ్వర్లు,కమటం పెద్ద స్వామి, సహాయ కార్యదర్శులు మామిడి శోభన్, ముత్యాల శివకుమార్ , పిన్ని రాము ,కమటం శ్రీధర్ లక్కాకుల సత్యనారా యణ, తోట నాగయ్య కొంతం శ్రీనివాస్, రావుల వెంకటేశ్వర్లు, గుండు దామోదర్, తోట మధు, మాజీ అధ్యక్షులు బనిశెట్టి వెంకటేష్ ,బండి ప్రభాకర్, గొట్టం ఏకాంతం, కమటం శ్రీనివాస్, కూన భద్రాద్రి, పూజల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

### టేకుమట్ల ఎస్ఐ గట్ల సుధాకర్

టేకుమట్ల జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య : మద్యం సేవించి వాహనాలు నడపరాదని టేకుమట్ల ఎస్స్ గట్ల సుధాకర్ ఆదివారం అన్నారు నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపే వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టం పరిధిలో కఠిన చర్యలు తప్పవని టేకుమట్ల ఎస్ఐ గట్ల సుధాకర్ అన్నారు. టేకుమట్ల మండలంలోని రామకిష్టాపూర్(టి) గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేశారు.అనంతరం వాహనదారులు ఉద్దేశించి ఎస్ఐ గట్ల సుధాకర్ మాట్లాడుతూ ద్విచక్ర,త్రి,చక్ర వాహనదారులు విధిగా వాహనాలకు సంబంధించిన పత్రాలు,లైసెన్స్,హెల్మెట్, యూనిపామ్ తప్పనిసరిగా కలిగి ఉండాలని వాహనాలు నడిపేటప్పుడు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సామర్థ్యాన్ని మించిన లోడును రవాణా చేయకూడదని నిబంధనలు అతిక్రమిస్తే చట్టం పరిధిలో శిక్షర్హులు అవుతారని ఎస్ఐ సుధాకర్ అన్నారు. తనిఖీలో పోలీస్



సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు ప్రేమల వాన పుస్తకావిష్కరణ

### కవిత్వాన్ని వ్యాప్తి చేస్తున్న కవి కేతిరెడ్డి

### ప్రముఖ కవి దర్భశయనం శ్రీనివాసచార్య

నర్సంపేట ప్రతినిధి : మేజర్ న్యూస్ (సూర్య): కవిత్వాన్ని వ్యాప్తి చేస్తున్న కవి కేతిరెడ్డి యాకూబ్ రెడ్డి అని దర్భశయనం శ్రీనివాసాచార్య అన్నారు. ఆదివారం పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ లో కేతిరెడ్డి యాకూబ్ రెడ్డి రాసిన 'రెండు ప్రేమల వాన' పుస్తక సంపుటాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుస్తకంలోని కవిత్వంలో మానవతావాదం, జీవన తాత్వికత మెండుగా ఉన్నాయన్నారు.'ఆమె' అనే కవితలో జీవన సహచరిపై ఉండాల్సిన అనురాగ, బాధ్యతల్ని ఆయన ఎలా కవిత్వీకరించారో తెలియజేశారు. కవి






సంగమం వ్యవస్థాపకులు కవి యాకూబ్ మాట్లాడుతూ భావుకత, నిండు మానవ జీవిత సారం ఈ పుస్తకంలో ఉన్నాయన్నారు. ఆర్ద్రత నిండిన కవిత్వమని , జీవన తాత్వికత వైపు నడిపించే కవిత్వమని తెలిపారు. సున్నిత భావాల సమాహారం, సమాజాన్ని మేల్కొలిపే పలు అంశాలు ఈ కవిత్వంలో ఉన్నాయని స్పష్టం చేశారు. సమాజ హితాన్ని కోరుకునేదే కవిత్వం అని అదే ఎక్కువ కాలం కొనసాగుతుందని పేర్కొన్నారు. పాఖాల కవుల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత కంది గోపాల్ రెడ్డి, ప్రముఖ వైద్యులు వి ఎం జయుడు, బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ రెడ్డి, గీతాంజలి విద్యాసంస్థల అధినేత సుబ్బారావు, కవులు బండారి రాజ్ కుమార్, లీడ్ వ్యవస్థాపకులు కాసుల రవి కుమార్, వడ్లకొండ దయాకర్, పుచ్చ కుమారస్వామి, చిట్ల ప్రేమ్ కుమార్, శిల్పా జగదీష్, బిల్లా మహేందర్, కుంజ కళ్యాణి , చుక్కల సుదర్శన్, శ్రీలేఖ సాహితి టీ శ్రీరంగస్వామి, తండా హరీష్ గౌడ్ , తెలంగాణ సుప్రసిద్ధ కవులు, కళాకారులు పాల్గొన్నారు.

# ఈ ఓటమి ఒక స్పీడ్ బ్రేకర్ మాత్రమే..!

మొదటి పేజీ తరువాయి..

చెప్పారు ఇంకా వెయ్యలేదు ఎందుకు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక పూర్తిగా విఫలంఅవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 50 రోజులలోనే బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై, కార్యకర్తలపైన భౌతిక దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన పార్టీ కార్యకర్తలకు కష్టం వస్తే అందరం ఒకటి కావాలని సూచించారు.పాలకుర్తి నియోజకవర్గ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. మళ్లీ ఎన్నికల్లో పాలకుర్తి గడ్డ మీద నుండి పోటీచేస్తా.. మళ్లీ విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో విషప్రచారం చేసి గెలిచిందన్నారు. చిన్న చిన్న కారణాలతో మనం ఓడిపోయాం, కార్యకర్తల సూచనలు పరిగణనలోకి తీసుకొని పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ ఓటమి ఒక స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని, భవిష్యత్ లో వచ్చే ఎన్నికల్లో గెలిచేది బిఆర్ఎస్ పార్టేనని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పరిస్థితి ఘోరంగా ఉంటుందని సర్వేలు చెబుతున్నాయిని తెలిపారు. కీలకమైన పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన అభ్యర్థి గెలుపుకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ లో ఉంటూ పార్టీకి ద్రోహం చేసిన వారిపై చర్యల కోసం డిమాండ్లు వచ్చాయని తెలిపారు. ఇక నుండి పార్టీ సంస్థాగత బలోపేతం కోసం కష్టపడ్డ వారికే పార్టీలో గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో గ్యారెంటీగా పాలకుర్తి నుండి మెజారిటీ వస్తుందని స్పష్టం చేశారు. మన ప్రభుత్వం గ్రామాల్లో మంజూరు చేసిన పనులను ఆపితే ప్రశ్నించండని తెలిపారు. పార్టీని పటిష్టం చెయ్యాలని నేను కెసిఆర్ దృష్టికి తీసుకొని వెళ్తానని అన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ



తెలంగాణ తెచ్చిన విరుడు కేసీఆర్ కావున మనమందరం వారివెంట ఉండాలని అన్నారు. ఎమ్మెల్సీ పదవుల్లో మనకు రాష్ట్ర కాంగ్రెస్, కేంద్ర బీజేపీ ప్రభుత్వాలు అన్యాయం చేశాయని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ రెండు మిలకత్ అయ్యి బిఆర్ఎస్ ను దెబ్బతియ్యాలని చూస్తున్నారన్నారు. సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 1లక్ష75 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. రైతులకు 24 గంటల కరెంట్,రైతు బంధు, రైతు భీమా ఇచ్చిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అని కేసీఆర్ ప్రభుత్వం పార్టీ బేధాలు చూడకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించింది ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ మండల కమిటీ,గ్రామ కమిటీ, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.





# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




రాయపర్తి (మేజర్ న్యూస్ సూర్య) జనవరి 28: మండలంలోని కొండూరు గ్రామంలో ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు .ఈ సందర్భంగా వారంతా చిన్ననాటి స్నేహితులు.ఒకేచోట చదువుకున్నారు.పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. కొండూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009-2010బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువతో ఘనంగా సన్మానించారు. 60మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొంది. ఇక నుంచి టచ్లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్ఫోన్లలో బంధించుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆనాటి ప్రధానోపాధ్యాయులు పిన్నింటి కిషన్ రావు, ఉపాధ్యాయులు డి నరసింహ రావు, శ్రీ హర్ష, ఏం ఎస్ రావు, అంజయ్య, ఏం డి పాషా, శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ చారి , ఉపాధ్యాయురాళ్లు శోభ రాణి, శివ ప్రియ, రాజ శ్రీ, సుజాత, మనిమాల పూర్వ విద్యార్థులువెంకటేష్, అజయ్, ప్రవీణ్, రవీందర్, రత్నాకర్, రాజు, సుధాకర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జనవరి 29న ఛలో కలెక్టరేట్

**ఎస్ఎఫ్ఐ మరిపెడ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు**




కురవి జనవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆద్వర్యంలో జనవరి 29న ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్ ఎఫ్ ఐ మరిపెడ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు తెలిపారు. ఆదివారం కురవి మండల కేంద్రము లో ఏర్పాటు చేసిన సమావేశంలో డివిజన్ కార్యదర్శి గంధసిరి జ్యోతి బసు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత విద్యా సంవత్సరంతో కలిపి 7800 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్స్ , ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపులకై తలపెట్టిన ఛలో కలెక్టరేట్ కార్యక్రమానికి వేలాదిగా విద్యార్థులు తరలిరావాలని,ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల కార్యదర్శివీరెందర్, నాయకులుమహేష్,నవీన్ ,ప్రవీణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుడి కుటుంబానికి రూ.14 వేల ఆర్థిక సహాయం అందించిన కళాకారులు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): కళాకారుడి కుటుంబానికి తోటి కళాకారులు ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన కళాకారుడు కనుకుల వేణు గుండెపోటుతో ఇటీవల మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి తోటి కళాకారులు రూ.14 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సినీ గేయ రచయిత గిద్దె రాంనరసయ్య, కంబాలపల్లి సత్యనాయుడు, పడిదం రాజేందర్, గాదెపాక బాబు, బక్కి యాదగిరి, బరిగల రవీందర్, మెరుగు రవీందర్ గౌడ్, ఆలువాల రాజు, దేశెట్టి ప్రవీణ్, శ్రరినివాస చారి, డప్పు లక్ష్మణ్, యాకంతం, కనక రాజు, దిలీప్, అరుణ్, కన్నం వెంకన్న, సురేష్, తదితరులు పాల్గొన్నారు.జ

## ప్రీమినెంట్ సీడు 999 తేజ రకంతో అధిక లాభాలు




రేగొండ జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన మెరుగు హరీష్ అనే రైతు 2 ఎకరాల వ్యవసాయ భూమిలో తేజ రకం మిరప పంటను వేయగా ఎకరానికి 30 నుండి 35 క్వింటాళ్లు దిగుబడి వస్తుందని రైతు ఆనందం వ్యక్తం చేశాడు.రెండు ఎకరాలలో దాదాపుగా 70 క్వింటాళ్ళు దిగుబడి వస్తుందని అన్నారు. ఈ మిర్చి పంటను చూడడానికి వేరు వేరు గ్రామాల నుండి 450 మంది రైతులు మిరప పంటను చూడడానికి వచ్చారు. రైతులందరూ ప్రిమినెంట్ సీడు వారి 999 తేజ రకం వేసి అధిక లాభాలు పొందాలని కంపెనీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియామేనేజర్.ఎన్.రవీందర్,ఏరియా సేల్స్.ఆఫీసర్ వి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి సీతక్క

## జనన నిరీక్షణ గది, కిచెన్ షెడ్డు ప్రారంభం

గోవిందరావుపేట, జనవరి 28 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలో పలు అభివృద్ధి పనులను ఆదివారం పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ తో కలిసి ప్రారంభించారు. మేడారం భక్తులతో పాటు జిల్లాలోని పర్యాటక కేంద్రాలను సందర్శించే పర్యాటకుల కోసం కిచెన్ షెడ్డును ఏర్పాటు చేయగా ఆదివారం చల్వాయి సర్పంచ్ ఈసం సమ్మయ్య, ఉపసర్పంచ్ తెల్ల హరిప్రసాద్ పలువురు వార్డు సభ్యులతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. అనంతరం గోవిందపేట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన జనన నిరీక్షణ గదిని ఆదివారం మంత్రి సీతక్క ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులు ఎప్పటికీ అందుబాటులో ఉండాలని అన్నారు. జనన నిరీక్షణ గది గర్భిణీ స్త్రీలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న సమస్యలను డాక్టర్ పోరిక చంద్రకాంత్ వినతి పత్రం ద్వారా మంత్రికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల డాక్టర్ పోరిక చంద్రకాంత్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. సీతక్క వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.








# చిందు యక్షగాన కళారూపాలకు జీవం పోసిన గడ్డం సమ్మయ్య

## పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన గడ్డం సమ్మయ్య కు ఘన సన్మానం

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల జనవరి 28 (మేజర్ న్యూస్ సూర్య): దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగమ్ముల సుధాకర్ రావు బీఆర్ఎస్ మండల పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి స్వయంగా సమ్మయ్య స్వగృహానికి వెళ్లి అభినందించి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి పారితోషికాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మయ్యకు పద్మశ్రీ అవార్డు కు ఎంపిక కావడం ఎంతో సంతోషదాయకమని అంతరించిపోతున్న గ్రామీణ కళలను ప్రోత్సహించవలసిన బాధ్యత మన అందరిపై ఉందని రాబోవు తరాల వారికి గ్రామీణ కళల





యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చిందు యక్షగాన కళారూపాలకు జీవం పోసిన గడ్డం సమ్మయ్య ఆయన బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి పార్టీ ముఖ్య నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఏల సోమ సుందర్ చామల విక్రం రెడ్డి ఎండి మజార్ పాషా మొలుగూరి రమేష్ యువజన నాయకులు కోతి ప్రవీణ్ బోనగిరి యాకస్వామి వంగ అర్జున్ గడ్డం రాజు కారుపోతుల యాదగిరి పానుగంటి కృష్ణ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మా ఆరోగ్య బంధావుడిని కోల్పోయాం

**ఆయన సేవలు అనిర్వచనీయం**

**మా డాక్టరే మా గ్రామదేవుడు**

**ఆపద అంటే అర్ధరాత్రి అపరాత్రే అని లేకుండా**

**స్పందించే దయానియుడు మా డాక్టర్!!సాబ్**

**ఆర్ఎంపి మరణాన్ని జీర్ణించుకోలేని గ్రామస్తులు**

**దిక్కుతోచని స్థితిలో వినోబా నగర్ పల్లె ప్రజలు**

బయ్యారం జనవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాద్ జిల్లా బయ్యారం మండల పరిధిలోని వినోబా నగర్ గ్రామపంచాయతీలో గుండ గాని విష్ణుమూర్తి గత 30 సంవత్సరాలుగా అదే గ్రామంలో ఆర్.ఎం.పి గా సేవలు చేస్తూ మన్నలను పొందారు. అయితే వారు గత కొంతకాలంగా గొంతు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఈ నెల 20వ తారీఖున మరణించారు. వారు అందించిన ఆరోగ్య సేవలను గ్రామస్తుల గుర్తించి గ్రామ పరిధిలో ఉన్న అన్ని కుల సంఘ నాయకులందరూ కలిసి దశ దిశ కర్మలకు రూ.30 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఉమ్మడి పంచాయితీ అయిన గౌరారం పరిధి చుట్టుపక్కల గ్రామాలలో ఎన్నో సంవత్సరాలుగా ఆర్ఎంపీ డాక్టర్ గా విష్ణుమూర్తి చేసిన సేవలను మర్చిపోలేమని, ఇది ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద ప్రజలందరూ ఎలాంటి అనారోగ్య సమస్య ఉన్న ఆర్ఎంపీ విష్ణుమూర్తిని ఆశ్రయించేవారని, వారు ఎలాంటి ఆరోగ్య సమస్యలైనా పెద్ద ఆసుపత్రికి వెళ్లకుండానే మన గ్రామంలోనే మంచి మెరుగైన వైద్యం అందించేవారని అలాంటి సేవలను ఎప్పటికీ మర్చిపోలేమని గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మేకల ఉప్పలయ్య, దుస్సా వీరభద్రం,వీరన్న బానోత్ కిషన్, వర్రే నాగయ్య, ఎడమ మల్లేష్, తుమ్మనపల్లి శ్రీనివాస్, పూసపాటి పుల్లయ్య, వర్రే యాకయ్య,మురళి,బొల్లా నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుడి కుటుంబానికి రూ.14 వేల ఆర్థిక సహాయం అందించిన కళాకారులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): కళాకారుడి కుటుంబానికి తోటి కళాకారులు ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన కళాకారుడు కనుకుల వేణు గుండెపోటుతో ఇటీవల మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి తోటి కళాకారులు రూ.14 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సినీ గేయ రచయిత గిద్దె రాంనరసయ్య, కంబాలపల్లి సత్యనాయుడు, పడిదం రాజేందర్, గాదెపాక బాబు, బక్కి యాదగిరి, బరిగల రవీందర్, మెరుగు రవీందర్ గౌడ్, ఆలువాల రాజు, దేశెట్టి ప్రవీణ్, శ్రరినివాస చారి, డప్పు లక్ష్మణ్, యాకంతం, కనక రాజు, దిలీప్, అరుణ్, కన్నం వెంకన్న, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో మేడారం జాతర నిర్వహణ



**భక్తులు ట్రాఫిక్ నియమాలను పాటించాలి జిల్లా ఎస్ పి డా. శబరిష్**



తాడ్వాయి జనవరి 28 మెజర్ న్యూస్ సూర్య: ప్రశాంత వాతావరణంలో జాతర నిర్వహించడం జరుగుతుందని జాతరకు వచ్చే భక్తులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని జిల్లా ఎస్పీ శబరీష్ అన్నారు. ఆదివారం మేడారంలోని పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఈ జాతరకు ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా తెలుగు రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు సమ్మక్క సారక్క జాతరకు వస్తున్న దృష్ట్యా భక్తులకు గద్దెలకు సమీపంగా నూతన పార్కింగ్ స్థలాలను గుర్తించడం జరిగిందని భక్తులను దేవతల గద్దెలకు సమీపంగా చేర్చడమే ముఖ్య ఉద్దేశం అని దానికి అనుగుణంగా ట్రాఫిక్ మళ్లింపు చేశామని దీనికి భక్తులందరు సహకరించాలని వాహనాల రద్దీ దృష్ట్యా పస్రా మీదుగా మేడారం వచ్చు వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరిగిందని,ఎవరు కూడా ఓవర్ టేక్ చేయవద్దని, రోడ్ కి ఇరువైపులా ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను నిలుపరాదని,వారికి కేటాయించబడిన స్థలాలలో మాత్రమే పార్కింగ్ చేయాలని, భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకునేలా అన్ని చర్యలు చేపట్టామని అందుకు గాను మేడారం వచ్చు భక్తులు పోలీసులకు సహకరించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో పస్రా సిఐ శంకరర్,ఎస్సై శ్రీకాంత్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ శనిగరపు రాజేందర్



గణపురం జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య: అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ శనిగరపు రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జిల్లా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పుల్ల ప్రేమ్ సాగర్ , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య పాల్గొనగా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా శనిగరపు రాజేందర్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పుల్ల మల్లయ్య మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల పై జరుగుతున్న సంఘటనలను అరికట్టడానికి అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు గ్రామస్థాయి నుండి మండల స్థాయి కమిటీలు వేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక విభాగం కార్యదర్శి జన్నె యుగంధర్, ముప్పిడి శంకర్ ,ఆరు ముళ్ళ ఎల్లస్వామి ,గ్రామ శాఖ అధ్యక్షులు తిక్క సంపత్, దూడపాక శ్రీనివాస్ ,చిలువేరు ఉదయాకర్ ,కుక్క ముడి బాబు, దౌడు రమేష్, రత్న శేఖర్, నగరంపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య రాజు నాయక్ ,మోరే హనుమంతు లింగయ్యలు పాల్గొన్నారు.